17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
శనివారం | 04 మే 2024 | పేజీలు 9

### ఉరవకొండ ప్రచార హోరులో...

# కాంగ్రెస్ దూకుడు

**ఇండియా కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా**

**రైతుకు రూ.2లక్షల దాకా రుణమాఫీ, మహిళలకు ఏడాదికి రూ.లక్ష సాయం**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రచార హోరులో కాంగ్రెస్ తన దూకుడును ప్రదర్శిస్తోంది. ఇండియా కూటమిని ఆశీర్వదించాలని ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి వై మధుసూదన్ రెడ్డి ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. కాంగ్రెస్‌తో పాటు సిపిఐ, సిపిఎం నాయకులు, కార్యకర్తలతో కలిసి తనదైన శైలిలో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఇండియా కూటమి అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధ్యమని, విభజన హామీలు అమలు చేయడం సైతం కాంగ్రెస్ పార్టీ బాధ్యతగా తీసుకుంటుందని విజ్ఞులు, ఉద్యోగులు, యువత దృష్టికి ఎమ్మెల్యే అభ్యర్థి తీసుకెళ్తున్నారు. కూటమి అధికారంలోకి వస్తే రైతులకు రూ. 2లక్షల వరకు రుణమాఫీ అమలు చేసి తీరుతామని, ఇంటికో మహిళకు ఏడాదికి రూ.లక్ష సాయం అందజేస్తామన్న గ్యారంటీలను ప్రజలకు వివరిస్తున్నారు. వైకాపా ఐదేళ్ల పాలనలో దౌర్జన్యాలు

మిగతా 4లో



# ఫ్యాను గుర్తుకు ఓటు వేద్దాం

**వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దారెడ్డిని గెలిపిద్దాం : హీరాపురం ఫయాజ్ బాష**



**తాడిపత్రి మేజర్ న్యూస్:** ఫ్యాన్ గుర్తుకు ఓటు వేద్దాం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కేతిరెడ్డి పెద్దారెడ్డిని గెలిపిద్దాం అంటూ పట్టణంలోని 2 వార్డ్‌లోని బండా మజీద్, పడమటిగేరి, పల్లవి ఫంక్షన్ హాల్ ప్రాంతాలలో రాష్ట్ర వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు, ఫయాజ్ భాషా ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్ భాష శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా వార్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రజల యోగక్షేమా లను అడిగి తెలుసుకున్నారు.వైసీపీ ప్రభుత్వ సంక్షేమపథకాల లబ్ధి ని ప్రజలకు వివరిం చారు. సంక్షేమ పాలను కొనసాగాలని ఫ్యాను గుర్తు ఓటు వేసి వైసీపీ ఎమ్మెల్యే పార్టీ కేతిరెడ్డి పెద్దారెడ్డిని, పార్లమెంట్ అభ్యర్థి శంకర్ నారాయణలను అధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, మైనార్టీ సోదరులు, వైసిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఓ వెంకన్న

**పట్టుబడిన రూ.2 కోట్ల లోగుట్టు**

# 'వంకర' బుద్ధి



- ఓ మీడియా ఛానల్‌తో పాటు పోలీసులకు పక్కా సమాచారం...
- తిన్నింటికే విషం పెట్టిన ఓ తెలుగు చీడ
- ఖర్చు కోసం తీసుకెళ్తున్న అప్పుసొమ్మును పట్టించి శునకానందం

**ఇతనిది పుట్టుకతోనే వంకర బుద్ధి. ఊహ తెలిసిన నాడే తెలుగుదేశం పార్టీలోకి చేరాడు. ఇతని బుద్ధి ఎలా ఉంటుందంటే పాపమని అన్నం పెడితే తిన్నింటికే విషం పెట్టే ఓ చీడ. ఆ పార్టీలో అంతా నాదే చెల్లుబాటు కావాలి.. నన్ను కాదన్నా.. నా మాట వినని ఏ నేత బాగుపడకూడదన్న వక్ర ఆలోచన. అందరితో కలిసిపోయినట్టే ఉంటాడు.**

**రాప్తాడు, మేజర్ న్యూస్ :** పక్కకు వచ్చి వెన్నుపోటు పొడవడంలో ఇతనికి మించిన ఘనపాటి లేదు. అలాంటి పోటే పొడిచాడు. తిన్నింటికే విషం పెట్టాడు. పక్కనే ఉన్న నియోజకవర్గ నేత నుండి ఎన్నికల కోసం అప్పుచేసి తీసుకెళ్తున్న సొమ్మును పక్కనే ఉండి ఓ ఛానల్ కు సమాచారం ఇచ్చాడు. అంతటితో ఆగలేదు ఆ ఛానల్ ద్వారా ఓ పోలీస్ అధికారికి పక్కా సమాచారం ఇచ్చాడు. ఆ నంబర్ గల వాహనం ఎక్కడినుండి ఎక్కడికి పోతుందో కూడా చెప్పడంతో

మిగతా 03



### ప్రకాష్ రెడ్డి చేతనైతే

# వలసలు ఇప్పటికైనా ఆపుకో..!!

**నీ పార్టీని కాపాడుకోలేని వాడివి.. ప్రజలకు ఏం చేస్తావ్...**

**మాజీ మంత్రి పరిటాల సునీత విమర్శలు...**

**వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి కొనసాగుతున్న వలసలు...**

**రాప్తాడు, మేజర్ న్యూస్:** ప్రకాష్ రెడ్డికి చేతనైతే.. మీ పార్టీలో వలసలు ఆపుకోవాలని మాజీ మంత్రి పరిటాల సునీత సవాల్ విసిరారు. రాప్తాడు నియోకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు కొనసాగుతున్నాయి. తాజాగా అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో 90కుటుంబాల వారు వైకాపా నుంచి టిడిపిలో చేరారు. పరిటాల సునీత సమక్షంలో ఆత్మకూరు మండలం పి.యాలేరు గ్రామం నుంచి 18కుటుంబాలు. వై.కొత్తపల్లి గ్రామం నుంచి 2కుటుంబాలు, కనగానపల్లి మండలం కోనాపురం గ్రామం నుంచి 11 కుటుంబాలు, తగరకుంట గ్రామం నుంచి 5కుటుంబాలు,

మిగతా 2లో

# రాబోయేవి మంచి రోజులు..

## మన రోడ్లు బాగు చేసుకుందాం

**ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్‌షోలో అమిలినేని**

**రాష్ట్ర అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం**



**అనంతపురం, మేజర్ న్యూస్ :** మండలం ముచ్చర్లపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో రోడ్ షో నిర్వహించారు. ఎన్నికల ప్రచారనికి వచ్చిన కళ్యాణదుర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, గ్రామస్థులు పూలవర్షం కురిపించి ఘజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమిలినేని మాట్లాడుతూ గత ఐదేళ్లుగా

మిగతా 03



# తోడేళ్ళ గుంపును తరిమి కొట్టండి

**ఎన్నికల ప్రచారం లో ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్**

**గాండ్లపెంట, మేజర్ న్యూస్ :** ఐదు సంవత్సరాల సంక్షేమ పాలనలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండడం చూసి ఓర్వలేని కూటమి సభ్యులు అడ్డదారిలో అధికారం చేపట్టాలనే దుర్బుద్ధితో తప్పుడు హామీలు ఇస్తున్న తోడేళ్ళ లాగా గుంపు వస్తున్నారని ఓటు అనే ఆయుధంతో తరిమి కొట్టాలని కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ ఓటర్లకు సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని గొడ్డువెలగల, తుమ్మలబైలు, పెద్దతాండ, కటారుపల్లి, తూపల్లి, జీనులకుంట, గాండ్ల పెంట పంచాయతీలలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిం చిన గడపగడపకు ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అన్ని వర్గాల ఆడబిడ్డలు హారతులు పట్టి తోడబుట్టిన అన్న తమ్ముడి లాగా మమ్మల్ని ఆదరిస్తున్న తీరు చూసి టీడీపీ నాయకులు భయంతో వణుకుతున్నారు. తెల్ల కాగితం లాంటినాపై

మిగతా 02

### బిడ్డా... జగన్

# ఇక నీ పని అయిపోయింది!!

- జగనన్న కాలనీల పేరుతో దోపిడీలపర్వం
- జగనన్న పాలనలో దళితులపై అడుగడుగునా వేధింపులు హత్యలే!
- కేతిరెడ్డి లాగా దోచేసే రకం నేను కాదు
- దళిత సమ్మేళనంలో బిజెపి అభ్యర్థి సత్యకుమార్



**ధర్మవరం మేజర్ న్యూస్ :** రాష్ట్రానికి అభివృద్ధి కంటకుడిగా మారిన జగన్మోహన్ రెడ్డి ప్రజలు ఇంటికి పంపించడం ఖాయం అయిపోయిందని ధర్మవరం బిజెపి అసెంబ్లీ అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. శుక్రవారం సిఎన్బి కళ్యాణమండపం నందు దళితుల సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి దళిత సంఘం రాష్ట్ర నాయకులు గుడిసె దేవానందం అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా సత్య కుమార్, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలక ం మధుసూదన్ రెడ్డి, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ ఓబి రెడ్డి, మాజీ జెడ్పిటిసి మేకల రామాంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్, ఎమ్మెల్యే కేతిరెడ్డిపై

మిగతా 03

## జనసేన, టిడిపి సంయుక్త ప్రచారం...

### నారాయణపురంలో విశేష ఆదరణ..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు కూటమి అభ్యర్థుల విజయం కోసం కృషి చేయాలన్న సంకల్పంతో అనంత పురం జిల్లా జనసేన అధ్యక్షులు టి సి వరుణ్ మార్గదర్శకంలో జనసేన నాయకులు సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం నగరంలోని 4,5 వ డివిజన్లలో జనసేన నాయకులు టిడిపి తో కలిసి సంయుక్త ప్రచారంలో పాల్గొన్నారు. సాయంత్రం నారాయణపురంలో ప్రచార కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతపురం అర్బన్ కూటమి అభ్యర్థి దగ్గుపాటి వెంకటప్రసాద్ హాజరయ్యారు. బాబు సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. నారాయణపురం లో జనసేన ముఖ్య నాయకులు లాల్ స్వామి, రమణ అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ కు సాదర స్వాగతం పలుకుతూ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జనసేన సీనియర్ నాయకులు ఏంసి.బాలన్న అడ్వకేట్, జిల్లా కార్యదర్శి అవుకు విజయ్ కుమార్, నగర ప్రధాన కార్యదర్శి మేదర వెంకటేష్, హుస్సేన్, నగర కార్యదర్శి కుమ్మర మురళి, యువ నాయకులు పవనిజం రాజు, రహీం భాష, శ్రీనివాస్, హీద్దు, నజీమ్, వడ్డే పవన్, గోవర్ధన్, ప్రసాద్, ఉదయ్, తిమ్మప్ప, వంశీ, తెలుగుదేశం పార్టీ నాయకులు తెలుగు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్ర నగర్‌లో జనసేన ప్రచారం...



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** జనసే న టిడిపి బిజెపి కూటమి అనంత పురం పార్లమెంట్ అభ్యర్థి అంబిక లక్ష్మీనారాయణ, అర్బన్ అభ్యర్థి దగ్గుపాటి వెంకటప్రసాద్ లను గెలిపించాలని జనసేన తరపున జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి కోరారు. శుక్రవారం రామచంద్ర నగర్ లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో అర్బన్ అభ్యర్థి దగ్గుపాటి వెంకటప్రసాద్, మాజీ మేయర్ స్వరూప, జనసేన బిజెపి టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలతో కలిసి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

### కార్మిక దినోత్సవం సందర్భంగా

## నూతన స్థూపం, జెండా ఆవిష్కరణ

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు డివిజన్ కసాపురంలో 138వ కార్మిక



దినోత్సవం శుక్రవారం నూతన స్తూపం జండా ఆవిష్కరణ చేయడం జరి గింది. ఎనిమిది గంటలకు కోసం పోరా టాలు చేసి అసువులు బాసిన అమరులకు నివాళు లర్పించడం జరిగింది. కార్మికుల చట్టాలను సవరణ చేసి కార్పొరేట్ కు అనుకూలంగా వ్యవహరిస్తున్న బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి అనంతపూర్ జిల్లా నుండి ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ మరియు గార్లదిన్నె మండలం కమిటీ రాజశేఖర్ ఏఐకేఎంఎస్ మరియు గార్లదిన్నె కమిటీ రాము కసాపురం రామంజి నీలు కమిటీ సభ్యులు జక్కన్న మహిళా కమిటీ సభ్యులు జహీరా ఉమామహేశ్వరమ్మ గుంతకల్ ప్రగతి శీలా మహిళా సంఘం ఇంద్ర దేవి రత్న తదితరులు పాల్గొని హక్కుల కాలు రాస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటం చేద్దామని పిలుపునివ్వడం జరిగింది. ప్రపంచ కార్మికులారా ఏకంకండి మేడే వర్ధిల్లాలి కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి.

## క్యాంపస్ సెలక్షన్స్..నలుగురు గేట్స్ విద్యార్థులు ఎంపిక

**గుత్తి, మేజర్ న్యూస్ :** ఇండోర్ కు చెందిన క్యాపిటల్ వయా మల్టీనేషనల్ కంపెనీ వారు నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్ లలో గేట్స్ కళాశాలలోని బీటెక్ మరియు ఎంబీఏ చదువుతున్న నలుగురు విద్యార్థులు ఎంపికైయినట్లు గేట్స్ కళాశాల యాజ మాన్యం శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. ఎంపికైన వీరు కంపెనీలో రిలేషన్షిప్ ఎగ్జిక్యూటివ్ లుగా బాధ్యతలు చేపడుతున్నాట్లు వారు తెలిపారు. వీరికి ప్రారంభంలోనే వార్షిక వేతనం మూడు లక్షలు నిర్ణయించబడిందని కళాశాల ప్లేస్మెంట్ అధికారి పేర్కొన్నారు. ఎంపిక అయిన విద్యార్థులను కళాశాల యాజమాన్యం కరస్పాండెంట్ వికే పద్మావతమ్మ, డైరెక్టర్ శ్రీవాణి, ప్రిన్సిపాల్ డాక్టర్ సురయ, అభినందించారు.

## ఆసుపత్రిలో వృద్ధురాలు మృతి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో చికిత్సకు వచ్చిన వృద్ధురాలు శుక్రవారం మృతి చెందింది. ధర్మవరం కు చెందిన వెంకటలక్ష్మి అనే వృద్ధిరాలు గత కొద్దిరోజుల క్రితం చికిత్స నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆస్పత్రికి వచ్చింది. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. వారి కుటుంబ సభ్యులు ఎవరు అందుబాటులో లేకపోవడంతో మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచారు. కుటుంబ సభ్యులు సంబంధీ కులు తగిన ఆధారాలతో వస్తే మృతదేహాన్ని అప్పగించడం జరుగుతుందని తెలిపారు.

### పిల్లల మానసిక స్థితి, మనస్తత్వాన్ని అర్థం

## చేసుకుంటూ బోధించాలి

### శిక్షకుడు ఫయాజ్



**కుందుర్పి, మేజర్ న్యూస్ :** విద్యార్థులకు బోధిస్తున్న సమయంలో పిల్లల మానసిక పరిస్థితి మనస్తత్వాన్ని అర్థం చేసుకుంటూ ఉపాధ్యా యులు బోధించడం వల్ల పిల్లలు త్వరగా నేర్చుకునే అవకాశం ఉందని ప్రముఖశిక్షకులు ఫయాజ్ పేర్కొన్నారు. కుందుర్పి మండలం వ్యాప్తంగా అనేక సామాజిక, సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఎస్కే(సమాజక్రాంతి) చారిటబుల్ ట్రస్ట్ గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో మహిళలు, పెద్దలపట్ల గౌరవంగా నడుచుకోవడం, విలువలతో కూడినవిద్యను నేర్పించడంకోసం మండలంలో అనేక విలువల బడులు ఏర్పాటు చేయడం జరిగింది. అందులో బోధిస్తున్న ఉపాధ్యాయులకు ఐదు రోజులపాటు శిక్షణ కార్యక్రమం స్థానిక ఫాదర్ కళ్యాణ మండపంలో ఎస్ కే (సమాజక్రాంతి)చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు లెనిన్ బాబుఅధ్యక్షతన ఐదవ తేదీన ప్రారంభమైంది. అందులో భాగంగా మూడవ రోజు శుక్రవారం శిక్షకులు ఫయాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయులకు శిక్షణ ఇస్తూ గ్రామీణప్రాంతాల్లో అన్ని రకాలుగా వెనుకబడిన విద్యార్థులు, ముఖ్యంగా పేద విద్యార్థులు ఉంటారని అలాంటి పిల్లల మానసికస్థితి, మనస్తత్వంని అర్థం చేసుకుంటూ బొమ్మలు, నీతి కథలద్వారా విద్యను బోధిస్తే వారి ఉన్నత చదువులకు పునాదివేసే అవకాశం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేదవిద్యార్థుల చదువుకోసం ఎస్ కే చారిటబుల్ ట్రస్ట్ చేపట్టిన మహోన్నత కార్యక్రమం చాలా సంతోషమని, ఇలాంటి కార్యక్రమాలు చేయడానికి తమవంతు సహకారం అందిస్తామన్నారు. సమాజ క్రాంతి ట్రస్ట్ వ్యవస్థాపకులు గాయకుడు లెనిన్ బాబు మాట్లాడుతూ మేఏడవ నుండి విద్యార్థులకు వేసవిశిక్షణ శిబిరంలో ఆట, పాటలతో పాటు అనేకవిలువలతో కూడిన విద్యను అభ్యసించేందుకు తల్లిదండ్రులు సంబంధిత విలువలబడి ఉపాధ్యాయుల వద్ద వారిపిల్లల పేర్లను రిజిస్టర్ చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోఆర్డినేటర్లు రఘువీరా, దిలీప్, బొమ్మలింగ, శ్రీకాంత్ మండల వ్యాప్తంగా విలువల బడుల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రకాష్ రెడ్డి చేతనైతే వలసలు ఇప్పటికైనా ఆపుకో!!..

▸▸ మొదటి పేజీ తరువాయి

చెన్నేకొత్తపల్లి మండలం, ప్యాదిండి గ్రామం నుంచి 11కుటుం బాలు, రామగిరి మండలం, దుబ్బార్లపల్లి గ్రామం నుంచి ఒక ముఖ్య నాయకుడు, పెద్ద కొండాపురం గ్రామం నుంచి 5కుటుం బాల వారు తెలుగుదేశం పార్టీలో చేరారు. అలాగే అనంతపురం క్యాంప్ కార్యాలయంలోనే పరిటాల సిద్దార్థ సమక్షంలో అనంతపు రం రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామం నుంచి 20కుటుంబాలు, కనగానపల్లి మండలం నరసంపల్లి గ్రామం నుంచి 11కుటుంబాల వారు పార్టీలో చేరారు. వీరికి కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ ఎన్నికలకు ఇక 10రోజులు కూడా గడువు లేదని.. పార్టీలోకి కొత్తగా వచ్చిన వారు అనుక్షణం ప్రజల మధ్యనే ఉండాలన్నారు. వీలైనంత మందిని టీడీపీ వైపు వచ్చేలా చేయాలన్నారు. కూటమి విడుదల చేసిన మ్యానిఫెస్టోకి సంబంధించిన పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. మరోవైపు ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరులు బెదిరింపులు మానేసి.. సొంత పార్టీ నాయకులకు ఇప్పుడు న్యాయం చేయాలని సూచించారు. అసలు మీ పార్టీని కాపాడుకోలేని వారు.. ఇక ప్రజలకు ఏం న్యాయం చేస్తారని ప్రశ్నించారు.

## అభివృద్ధి జరగాలంటే చంద్రబాబుకు మద్దతు తెలపండి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల పరిధిలోని మూల్యాం గ్రామం నందు టిడిపి సీనియర్ నాయకులు ప్రభాకర శరభన గౌడ అశోక్ యల్లప్ప ఆధ్వర్యంలో ఇంటింటా తిరుగుతూ సూపర్ సిక్స్ పథకాలను సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందించారు. అభివృద్ధి జరగాలంటే చంద్రబాబుకి ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు శరభన్న గౌడ మాట్లాడుతూ వైసీపీ 5 సంవత్సరాల పాలనలో నిత్యవసర వస్తువుల ధరలు పెట్రోల్ డీజిల్ గ్యాస్ కరెంటు చార్జీలు ఆర్టీసీ చార్జీలు పెరగడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం సముద్రానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తామన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా ఒక్కొక్కరికి 15 వేల రూపాయల తల్లికి వందనం కింద అందిస్తామన్నారు. యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు లేదా నెలకు 3000 రూపాయల నిరుద్యోగ భృతి, ప్రతి రైతుకు ఏటా 20 వేల రూపాయలు ఆర్థిక సాయం ప్రతి మహిళకు నెలకు 1500 రూపాయలు, పెన్షన్ 4000 రూపాయలు పెంపు వికలాంగులకు 6000 రూపాయలు అందించి ఆదుకుంటాడు అన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్, ఎల్లప్ప, చంద్రశేఖర్ గౌడ, లక్ష్మన్న, కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

### తోడేళ్ళ గుంపును

## తరిమి కొట్టండి

▸▸ మొదటి పేజీ తరువాయి

చేయటానికి అరోప ణలు లేక కులం ప్రస్తా వన తెస్తున్న కూటమి అభ్యర్థి మానసిక పరిస్థితి నియోజకవర్గ ప్రజలకు అర్థమవు తోందని విమర్శిం చారు. ఇప్పటివరకు స్థానికుడిని కాద న్నారు. ఇప్పుడు కుల మతాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆరోపించారు. మేమేం చెప్పిన నమ్మేస్తారనే భ్రమలో ఉన్న వారు ఉన్నారని ప్రజలకు కులాలు, మతాలు అంటగట్టి లబ్ధి పొందాలని చూస్తు న్నారు. 14 ఏళ్ల పాలనలో దాచు కోవడం, దోచుకోవడం తప్ప అభివృద్ధి మాటే ఎరుగని టీడీపీకి, నిరు పేదలకు పంచిపెట్ట డమే తెలిసిన సంక్షేమాభివృద్ధి సారథి జగనన్నకు మధ్య వ్యత్యాసం గమనిం చాలన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్ బాషా, హిందూపురం పార్ల మెంట్ ఎన్నికల పరిశీ లకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, మాజీ టెంపుల్ చైర్మన్ గోపాలకృష్ణ, మండల ఎన్నికల ఇంచార్జ్ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ తాతం జగన్, జడ్పిటిసి భాస్కర్ రెడ్డి, కన్వీనర్ గజ్జల రవీం ద్రారెడ్డి, జెసిఎస్ కన్వీనర్ చంద్రశేఖర్ రెడ్డి, ఆయా సర్పం చులు, ఎంపీటీసీలు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్య కర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పింఛన్!.. అయ్యా పింఛన్!!



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండల కేంద్రంలోని పలు గ్రామ సచివాలయంలో వృద్ధులు, వితంతులు పెన్షన్ కోసం ఉదయం ఏడు గంటల నుంచి సచివాలయాల వద్ద పింఛన్ డబ్బుల కోసం ఇబ్బంది పడ్డారు. 11 అయినా సచివాలయ సిబ్బంది రాకపోవడంతో కొంతమంది ముసలి వాళ్లు అక్కడే మెయిన్ వాకిలి వద్ద బిక్కుబిక్కుమంటూ వేచి ఉండడం జరిగింది. అధికార యంత్రాంగం నిర్లక్ష్యం అవ్వ తాతలే కదా అని అలసత్వంతో వారికి పింఛన్ చెల్లించేందుకు ఆలస్యం అవుతుందని చెప్పి దిక్కుతోచక తీవ్ర అవస్థలు పడ్డారు. తమ పింఛన్ ఎవరు ఇస్తారు అంటూ ఎక్కడ ఇస్తారో చెప్పాలంటే సచివాలయ సిబ్బందిని వేడుకున్నారు. బ్యాంకు కి వెళ్ళగా అక్కడ డబ్బులు లేవంటూ మరీ రోజు రండి అని తిప్పి పంపడంతో నడవలేని పరిస్థితిలో ఉన్న అవ్వా తాతలు మూడు రోజుల నుంచి బ్యాంకు చుట్టూ ప్రదక్షిణాలు చేస్తున్న బ్యాంక్ ఇబ్బందిగానే సచివాలయ సిబ్బంది గానీ స్పందించలేదంటూ అకౌంట్లో అమౌంట్ పడలేదంటూ, చెక్ చేయక అమౌంట్ ఇంకా క్రెడిట్ కాలేదని తిప్పి పంపిస్తున్నారని. మరికొన్ని అకౌంట్లో లాక్ అయ్యావని చెప్తున్నారు. బ్యాంక్ అధికారుల నిర్లక్ష్యం ధోరణి వల్ల డబ్బులు ఉన్నా తీసుకోలేని పరిస్థితి ఏర్పడిందంటూ అవ్వ తాతలు కన్నీంటిపర్యమయ్యారు. ఇకనైనా అవ్వ తాతలకు ఇంటి వద్దనే పెన్షన్ పంపిణీ చేయాలంటూ బ్యాంకు చుట్టు ఎన్ని ప్రదక్షిణాలు చేసినా ప్రయోజనం లేదంటూ పింఛన్దారులు వాపోయారు. చాలామంది అవతాతలకు బ్యాంక్ అకౌంట్ లో లేకపోవడం ఉన్న అవే బ్లాక్ అవ్వడం లేక ఇతర సమస్యలతో ఉండడంతో పెన్షన్ అందుకోలేకపోయారు అధికారులు చర్య తీసుకుని తమ పింఛన్ తమకు అందేలా చూడాలంటూ మీడియా ముఖంగా తెలియజేశారు.

## నారా లోకేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన సీనియర్ నాయకులు కాయగూరల లక్ష్మీపతి



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** చంద్రగిరి పర్యటనలో ఉన్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ని జనసేన పార్టీ సీనియర్ నాయకులు తిరుపతి ఎన్నికల పరిశీలకులు కాయగూరల లక్ష్మీపతి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అనంతపురం అర్బన్, తిరుపతి ఎన్నికల పరిస్థితుల గురించి లక్ష్మీపతి నారా లోకేష్ కు వివరించారు. నర లోకేష్ ను కలిసిన వారిలో తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీనివాసులు, అనంతపురం అర్బన్ నగర ఉపాధ్యక్షులు గ్రంధి దివాకర్ ఉన్నారు.

## ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండాలి..

### - డీసీహెచ్‌ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** పామిడి.ప్రభుత్వ ఆసుపత్రిలో అనునిత్యం అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించేలా ప్రతి ఒక్కరూ పద్ధతిగా పని చేయాలని డీసీహెచ్ఎస్ డాక్టర్ పాల్ రవికుమార్ పేర్కొన్నారు. స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ను శుక్రవారం ఆకస్మికంగా ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రోగులకు అందజేస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఓపీ రికార్డులను పరిశీలించారు. రికార్డులు అసంపూర్తిగా ఉండడంతో హెడ్ నర్స్ శివకుమారిపై ఫైర్ అయ్యారు. అన్ని సౌకర్యాలు ఉన్నా, స్పెషలిస్టులు ఉన్నా ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పేద ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలందించడమే లక్ష్యంగా విధులు నిర్వర్థించాలన్నారు. ఉద్యోగం అనవసరం అనుకుంటే ఇంటికి వెళ్లిపోవచ్చంటూ అసహనం వ్యక్తంచే శారు. ప్రతి నెలా కనీసం 30 ప్రసవాలు జరగాలన్నారు. ఫార్మసీ విభాగంలో ఓపీ చీటీలు దస్త్బున్ ఉండడంపై ఫార్మాసిస్టు తేజస్విణి పై ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇష్టారాజ్యంగా వ్యవహరించవద్దండి అంటూ మండిపడ్డారు. ఈ ఔషదం ఎక్కడ అంటూ నిలదీశారు. పొంతనలేని సమాధానం చెప్పడంతో ఆయన అసంతృప్తి వ్యక్తంచేశారు. ఆసుపత్రిలో గుండెపోటుకు సంబంధించి విలువైన మందులు అందుబాటులో ఉన్నా సద్వినియోగం చేసుకోకపోవడంపై ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజలకు ప్రభుత్వాసుపత్రుల వైద్య సేవలపై నమ్మకం కల్పించాలన్నారు. అనంతరం శానిటేషన్, సెక్యూరిటీ, ఫెస్టు కంట్రోల్ సర్వీసు సిబ్బంది వేతనాలు పై ఆరా తీసి వారంలోగా జీతాలు వచ్చేలా తగిన చర్యలు తీసుకుంటానన్నారు.

## ఉరవకొండ ప్రచార హెూరులో... కాంగ్రెస్ దూకుడు

▸▸ మొదటి పేజీ తరువాయి



పెరిగిపోయాయని, రాష్ట్రంలో ప్రజలకు రక్షణ లేకుండా పోయిందని, జగన్ అరాచక, విధ్వంసక, నియంతృత్వ పోకడల ను ఓటర్లలో ఎండగడుతున్నారు. ముఖ్యమంత్రి జగన్ సంక్షేమం పేరుతో రూ వంద ఇచ్చి, రూ.వెయ్యి పేదల నుంచి లాగేస్తూ వారి నడ్డి విరుస్తున్నారని ఓటర్లలో చైతన్యం కలిగిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై మధుసూదన్ రెడ్డి శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండలం జరుట్ల రాంపురం లో ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. తొలుత జరుట్ల రామలింగేశ్వరున్ని దర్శించుకున్న వై. మధుసూదన్ రెడ్డి పేరు మీద అర్చకులు ప్రత్యేక పూజలు జరిపి ఆయనకు స్వామి ఆశీర్వచనం అందించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి ఇండియా కూటమిని ఆదరించాలని, హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థి తనయుడు వై. అవినాష్ రెడ్డి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. హస్తం గుర్తుకు ఓటు వేసి ఇండియా కూటమిని గెలిపించాలని ఓటర్ల వద్ద విజ్ఞప్తి చేస్తున్నారు.

**పలువురు కాంగ్రెస్‌లో చేరిక :** నియోజకవర్గ మండల కేంద్రం వజ్రకరూరులో పలువురు యువ నేత నిఖిల్ నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. యువనేత వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామానికి చెందిన వాసు, శివ, మహేష్, శంకర్ తదితరులు కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల న్యాయకత్వానికి ఆకర్షితులై పార్టీలోకి చేరినట్లు వారు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని పార్టీ యువ నేత వై. నిఖిల్ నాథ్ రెడ్డి వారికి భరోసా ఇచ్చారు.







## సత్య కుమార్‌ను ఆదరించండి

### ఎన్‌సిడి గ్రూప్ చైర్మన్ పిల్లేటి లోకేష్ కుమార్ పిలుపు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థి సత్యకుమార్ ను అఖండ మెజారిటీతో గెలిపించండి అని ఎన్ సి డి గ్రూపు చైర్మన్ పిల్లేటి లోకేష్ కుమార్ పిలుపునిచ్చారు. ధర్మవరం నియోజకవర్గ పరిధిలో ఆయన ప్రత్యేకంగా సత్య కుమార్ కు మద్దతుగా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మవరం అభివృద్ధికి ప్రత్యేక చొరవతో ఎన్డీఏ అభ్యర్థిగా ఆయనను నిర్ణయించడం శుభ పరిణామమని కొనియాడారు. ధర్మవరం అన్ని విధాలుగా అభివృద్ధి సాధించాలంటే సత్య కుమార్ కు ప్రజల అండదండలు ఉండాలని కోరారు. ధర్మవరానికి పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వం నిధులను తీసుకురావడం చేనేతలకు అభ్యున్నతి సాధించేందుకు ఆయన చొరవ చూపుతారని పిలుపునిచ్చారు. ధర్మవరం ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ కు మద్దతు తెలుపుతూ,ప్రచారంలో భాగంగా ఆయనతో తోడుగా నడుస్తూ ,ధర్మవరం ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ, ధర్మవరం ఇకపై అభివృద్ధి పథంలో నడుస్తుంది అని, సత్య కుమార్ యాదవ్ గారి నాయకత్వం లో ధర్మవరం ప్రజలు సుక సంతోషాలతో బ్రతుకుతారు అని భరోసా ఇచ్చారు. అదే విధంగా గ్రామాల వారీగా అంగవైక్యంతో, అనారోగ్యం తో బాధపడుతున్న ఎంతో మందిని కలిసి వారికి ధైర్యం చెప్తూ,మీకు ఆర్థికంగా సహాయం మరియు మెరుగైన వైద్యం సత్య కుమార్ యాదవ్ అన్న నాయకత్వంలో కచ్చితంగా జరుగుతాయని, కన్నీటి శోకములో ఉన్న వారిని పరామర్శించారు. అలాగే ఆయన ధర్మవరం ప్రజలతో మాట్లాడుతూ, గొప్ప వ్యక్తిత్వ విలువలతో ,ప్రజలకు భాగు కోసం అనునిత్యం శ్రమించే నాయకుడు ధర్మవరం లో పోటీ చెయ్యడం ,ధర్మవరం ప్రజల అదృష్టం అని ఆయన పేర్కొన్నారు.. రైతులతో మాట్లాడుతూ , బీడు భూములుగా ఉన్న రైతుల పంట పొలాలకు హంద్రీనీవా కాలువలు విస్తరణ చేసి,ధర్మవరం రైతులకు సాగు నీరు సత్యన్న నాయకత్వం తోనే సాధ్యమని ,ఆయన చెప్పినది చెప్పినట్టుగా చేసే నాయకుడు అని పేర్కన్నారు ఈ సందర్భంగా ఆయన నియోజకవర్గ పరిధిలో పలు ప్రాంతాలలో పర్యటించి ప్రత్యేకంగా వీరిని పరామర్శించారు. 1.పిల్లేటి లోకేశ్ కుమార్ గారు చేనేత కార్మికులను కలిసి వారి వృత్తి పరమైన సమస్యలు తెలుసుకుంటూ.. 2.పక్షవాతం తో బాధపడుతూ, ఉన్న వారితో మాట్లాడుతూ, ఆర్థికంగా భలం లేక , కుటుంబాన్ని పోషించుకొనే శక్తి లేని వారికి,సత్యకుమార్ అన్న నాయకత్వములో మంచి జరుగుతుందని వారికి ధైర్యం చెప్పారు. 3. లోకేష్ కుమార్ గారు గ్రామీణ ప్రజలతో మాట్లాడుతూ,వారి సమస్యలు తెలుసుకొని,వాటికి వాటికి పరిష్కారం చెప్తూ,ప్రజలు వైసీపీ గూండాలను ఎదుర్కొని ధైర్యంగా ఉండాలని ,ధర్మవరం సంక్షేమపథం లో నడుస్తుందని ప్రజలకు ధైర్యం చెప్పారు.

**బీటీపీ ప్రాజెక్టు పూర్తి చేయకుండా కళ్యాణదుర్గం నియోజకవర్గం**

## రైతులను మోసం చేసింది సీఎం వైఎస్ జగనే

### రంగయ్యను డమ్మీని చేసి ఇంచార్జ్ గా తీసుకోవాలని

### ఉమా మహేశ్వర్ నాయుడు పగటి కలలు

### టీడీపీ కూటమి అభ్యర్థులు అమిలినేని సురేంద్ర బాబు, అంబికా లక్ష్మీనారాయణలు గెలిస్తేనే బీటీపీ ప్రాజెక్టు పూర్తి అవుతుంది

### బీజేపీ నేత రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి



**శెట్టూరు, మేజర్‌న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గం, రాయదుర్గం నియోజకవర్గాలను సీఎం జగన్ మోహన్ రెడ్డి మోసం చేశారని బీజేపీ నేత రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి మండిపడ్డారు. బీటీ ప్రాజెక్ట్ నిర్మాణం, హంద్రీ నీవా 36 వా ప్యాకేజీ నిర్మాణం పై సీఎం ఇచ్చిన హామీల వీడియోలను కాపు చూపించడం జరిగింది. రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా 2021 లో వైఎస్ జగన్ ఇచ్చిన హామీ లు ఎక్కడ అమలు చేశారో కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రజలకు చెప్పాలన్నారు. నేను అనేక సార్లు ఈ పనులపై సీఎం జగన్ ను కలిసినా ఉపయోగం లేకుండా పోయింది.కనీసం ఎంపీ గా రంగయ్య ఐదేళ్లు నిధులు ఎందుకు తీసుకురాలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. భైరవాన్ తిప్ప ప్రాజెక్ట్ కు నీళ్ళు రాకపోతే కరవు వచ్చి తాగు నీరు లేకుండా ఇబ్బందులు పడుతమన్నారు. ఈ ప్రాంతానికి మోసం చేసింది జగన్ మొదటి ముద్దాయి అయితే కనీసం ఈ ప్రాంతానికి సంబదించిన బీటీపీ పై నోరుమెదపని ఎంపీ తలారి రంగయ్య రెండో ముద్దాయి అని అన్నారు. వైసీపీ నేత ఉమా మహేశ్వర నాయుడు గతం తెలియకుండా మాట్లాడుతున్నాడు. అసలు ఈ నియోజకవర్గం పై ఏమి అవగాహన ఉందని మాట్లాడుతున్నావ్, పదవి పై వ్యామోహం తప్పా ఏమైనా ఉందా అంటూ ప్రశ్నించారు. సైకో జగన్ పోవాలన్నప్పుడు ఎక్కడ పోయింది అభివృద్ధి వైసీపీ ప్రభుత్వ హయాం లో ప్రారంభించిన ప్రాజెక్ట్ లు నిర్మించి ఉంటే ఇప్పటికే నీటి కరవు ఉండేది కాదు ఉమా మహేశ్వర నాయుడు నిన్నటి వరకు సైకో పోవాలి, సైకిల్ రావాలి అని నినదించారు. టికెట్ రాకపోవడం తో విమర్శలు చేస్తున్నారు. వైసీపీ అభ్యర్థి కళ్యాణదుర్గం లో రంగయ్య లేకా ఉమా నా అని ప్రజలే అడుగుతున్నారు. రంగయ్య కి ఉమా ద్వారా అవమానం జరుగుతోంది. ఉమానే అభ్యర్థి కంటే ఎక్కువ మాట్లాడుతున్నారు. రంగయ్య ఓడిపోవాలని గుంతకాడ గుంటనక్క లాగా ఉమా కాచుకున్నాడు. ఓడించి ఇంచార్జ్ పదవి తీసుకోవాలని పగటి కలలు కంటున్నారు. వైసీపీ అభ్యర్థి ఓడిపోతే ఇక్కడి నుంచి పంపితే ఇన్చార్జి గా ఉండొచ్చు అని కలలు కంటున్నాడు ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు అమిలినే ని సురేంద్ర, ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ ను గెలిపించండి. సాగు, తాగు నీరు ఈ ప్రాంతానికి తీసుకు వస్తారు. బీటీపీ ప్రాజెక్టు ఆగింది వైసీపీ ప్రభుత్వం వల్లనే, కనీసం ఇదేళ్ల లో ఒక్క సారి కూడా అడిగిన పాపాన పోలేదు. కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రజలు గమనించాలని, ఉమా మోస పూరిత మాటలు చెప్పి మోసం చేస్తున్నారన్నారు.

## పాతహడగలి అంతర్ రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద పోలీసుల విస్తృత తనిఖీలు

### ఒకరి అరెస్ట్... 75 టెట్రా పాకెట్లు, ఒక ద్విచక్ర వాహనం సీజ్ చేసిన హీరేహాల్ పోలీసులు



**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** డి హీరేహాల్ పోలీసులు మండల పరిధిలోని పాత హడగలి చెక్పోస్ట్ పరిసరాలలో గట్టి నిఘా వేశారు. కర్ణాటక నుండి అక్రమంగా మద్యం జిల్లాలోకి ప్రవేశించ కుండా నిరంతర తనిఖీలు చేపట్టారు. శుక్రవారం పాత హాడగలి చెక్పోస్ట్ వద్ద బొమ్మనహాల్ మండలం కొత్తూరు గ్రామానికి చెందిన వడ్డే రాజేష్ అనే వ్యక్తిని పట్టుకొని అతని వద్దనుండి 75 టెట్రా ప్యాకెట్లు, ఒక మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు.

## ముస్లిం మైనార్టీ సోదరులతో ఆత్మీయ కలయిక

### మైనారిటీలకు అండగా తెలుగుదేశం పార్టీ - అమిలినేని



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కుందుర్పి మండల కేంద్రం లో ఉన్న జామీయా మసీ దులో ముస్లిం సోదరులతో ఆత్మీయ కలయికలో కళ్యాణదుర్గం తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు అమిలినేని పాల్గొన్నారు. మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ మైనారిటీ సోద రులకు అండగా ఉంటుందన్నారు. అనంతరం ముస్లిం సోదరులు వారి సాంప్రదాయం ప్రకారం సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనారిటీ సోదరులు, కుందుర్పి మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

# యువతను దగా చేసిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఓటుతో బుద్ధి చెప్పండి..

**– ఏఐవైఎఫ్ ఆవిర్భావ దినోత్సవంలో సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి సి. జాఫర్**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : ఉద్యోగ, ఉపాధి అవకాశాల పేరుతో నిరుద్యోగ యువతను దగా చేసిన కేంద్రంలోని ఎన్డీఏ, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వానికి ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని సిపిఐ ఎమ్మెల్యే అభ్యర్థి సీ జాఫర్ పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమానికి జాఫర్ ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఎగరవే శారు. అనంతరం కేక్ కట్ చేశారు.జాఫర్ మాట్లాడుతూ ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు భర్తీ చేస్తానని,నల్ల ధనాన్ని వెనక్కి తీసుకువచ్చి ప్రతి ఒక్కరి ఖాతాలో రూ.15 లక్షలు జమ చేస్తానని యువతను, ప్రజలను ప్రధాని మోదీ మోసం చేశారని విమర్శిం చారు. నిరుద్యోగులను మోసం చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ఎన్నికల్లో నిరుద్యోగులు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి మోహన్ కృష్ణ, సహాయ కార్యదర్శి రాకెట్ల సహాయ కార్యదర్శి నగర అధ్యక్షుడు శ్రీనివాసులు బి.కేస్ మండల నాయకులు చాంద్ బాషా రాజశేఖర్ నగర ఉపాధ్యక్షులు శ్రీకాంత్ షకీల్ ఆనంద్ మాజీ ఏఐవైఎఫ్ నాయకులు సుక దేవ నగర్ శాఖ జీలన, నవ యుగ కార్యదర్శి రాజు, జాఫర్, పిరా నాగార్జున తదితరాలు పాల్గొన్నారు.

# వైసీపీ అడ్డుకున్న ఇంటి నిర్మాణం పూర్తి

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి పుట్టపర్తి జిల్లాలోని ధర్మవరం నియోజకవర్గ పరిధిలో ఉన్న ముదిగుబ్బ లో గత నాలుగేళ్లుగా ప్రభుత్వం అడ్డుకున్న ఇంటి నిర్మాణాన్ని ఎన్డీఏ అభ్యర్థి సత్యకుమార్ నేతృత్వంలో నిర్మించారు. ప్రభుత్వం తరపున పట్టా అందించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్థానిక సర్పంచ్ తీవ్ర ఇబ్బందులకు గురిచేసి ఇంటి నిర్మాణాన్ని పూర్తిగా నిలిపేశారు. గత నాలుగేళ్ల నుంచి సాగుతున్న ఈ తంతును శుక్రవారం చరమగీతం పాడారు. గతంలో అనేకసార్లు ఆయా ప్రభుత్వ శాఖలకు వెళ్లి వారిపై ఫిర్యాదు చేసిన పట్టించుకోకపోవడంతో ఇంటి నిర్మాణం పూర్తిగా ఆగిపోయింది. దీంతో వారికి ఎన్ డి ఏ అభ్యర్థి తరపున భరోసా కల్పించి ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేశారు. వారు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# చంద్రబాబుతోనే వికలాంగులకు సంక్షేమం

**– విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్నగారి కుమార్**



అనంతపురం మేజర్ న్యూస్ : పామిడి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే వికలాంగుల కు సంక్షేమం దరిచేరుతుందని విభిన్న ప్రతిభావంతుల జిల్లా అధ్యక్షులు అప్పన్న గారి కుమార్ పేర్కొన్నారు. పామిడిలో శుక్రవారం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఆయన ప్రసంగిం చారు. ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఏర్పడితే వికలాంగులకు రూ.15వేలు పింఛన్ అందజేస్తామ నడం ఎంతో హర్షించదగ్గ విషయ మన్నారు. వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో దాదాపు 95వేల ఫింఛన్లు తొలగించారన్నారు. వైసీపీ ప్రభుత్వం వికలాంగులను విస్మరించిం దన్నారు. వికలాంగులందరూ ఎన్డీయే కూటమిని బలపరుస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ మాజీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి బొమ్మా మోహనకృష్ణ, శ్రీరాములు, విభిన్న ప్రతిభావంతులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు ఓటు వేస్తే సంక్షేమ పథకాలకు ముగింపు పలికినట్లే..

**– శింగనమల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు**

గార్లదిన్నె మేజర్ న్యూస్ : గడచిన ఐదేళ్లలో ఒక పక్క సంక్షేమాన్ని, మరోపక్క అభివృద్ధిని అందించి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నదేనని శింగనమల వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు అన్నారు. మండలం కనంపల్లి, పాపినేపాళ్యం, ఎగువపల్లి, కల్లూరు గ్రామాలలో " మన ఊరికి మన వీరా" కార్యక్రమంలో భాగంగా అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకర నారాయణ, జిల్లా పార్టీ అధ్యక్షులు పైలా నరసింహయ్య, ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి, జడ్పీ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎగ్గుల శ్రీనివాసులు, పార్టీ శ్రేణులతో కలిసి గడపగడపకు వైయస్సార్ ఎన్నికల ప్రచారాన్ని వీరాంజనేయులు చేపట్టారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని హారతులు, పూలు చల్లుతూ ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా ప్రజలను పలకరిస్తూ జగనన్న చేసిన సంక్షేమాన్ని వివరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తమను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వై నారాయణ రెడ్డి, మండల కన్వీనర్ కణంపల్లి నరేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కుంచం రామ్మోహన్ రెడ్డి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# మీ ఇంటి ముంగిటికే సంక్షేమ పథకాలు

**– మేనిఫెస్టోలోని ప్రతి పథకం పేదల అభివృద్ధి కోసమే – టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట మద్దతుగా ప్రచారం**

**గాండ్ల పెంట, మేజర్ న్యూస్ :** ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే మీ ఇంటి వద్దకే సంక్షేమ పథకాలను వర్తింపజేసే బాధ్యత తెలుగుదేశం పార్టీ దన్నారు. మేనిఫెస్టోలో ప్రకటిం చిన ప్రతి పథకం ప్రజల అభివృద్ధి కోసమేనని టిడిపి నాయకులు పేర్కొన్నారు. కదిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ కు మద్దతుగా శుక్రవారం మండలంలోని వేపరాల గ్రామ పంచాయతీ లోని సీఎం తండా, వేపరాల, దళితవాడ, తాళ్లకాల్వ, చిన్నక్క గారి పల్లిలలో నాయ కులు ప్రచార కార్యక్ర మాన్ని కొనసా గించారు. ప్రతి ఇంటికి వెళ్లి టిడిపి ప్రకటించిన సూపర్ ఇటీవల పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు విడుదల చేసిన మేనిఫెస్టో సైతం నాయకులు ప్రజలకు వివరిస్తూ ప్రచారాన్ని కొనసాగించారు. రైతులు, మహిళలు, నిరుద్యోగులు పెద్దపీట వేయడం జరిగిందని తెలియజేశారు. అన్ని వర్గాలను దృష్టిలో ఉంచుకొని మేనిఫెస్టో ప్రకటించడం జరిగిందని ప్రజలు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. సంవత్సరాలుగా కదిరి నియోజకవర్గ ప్రజలకు ఏమి చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సైకిల్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓట ర్లను నాయకులు కోరారు. కార్యక్రమంలో మండల



కన్వీనర్ సీఎం కొండయ్య, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు అప్పిరెడ్డి వెంకటరమణారెడ్డి , క్లస్టర్ ఇంచార్జ్ ప్రసాద్, బిజెపి కేశవరెడ్డి, వెంకటేష్ నాయక్, మాజీ ఎంపీపీ గంగరాజు, ఎంపీటీసీలు జయ రామకృష్ణారెడ్డి, శ్వేత సోమశేఖర్ రెడ్డి, సర్పంచులు చంద్ర గజ్జల సిద్ధార్థ రెడ్డి, మాజీ సర్పంచ్ కాకర్ల రవీంద్రారెడ్డి, వెంకటేష్ రంగస్వామి రెడ్డి, రంగధామిరెడ్డి దొనికొండ ఆనంద్, శేఖర్, బాబాసాబ్, బూత్ కన్వీనర్ ఆంజనేయులు, బూత్ కన్వీనర్ నరసింహులు( చిన్నోడు), నాగరాజు, బత్తల నాగేశ్వర, మధు బోర్ వెల్స్ రవి, ఐ టిడిపి పవన్, అక్రమ్ భాష, బాబ్జిన్ ,సన ,సికిందర్, మధుసూదన్ రెడ్డి, ఆఫ్జల్, సూర్య శేఖర్ రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# కూటమి మేనిఫెస్టో వరం లాంటిది...

తనకల్లు, మేజర్ న్యూస్ : టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన ఉమ్మడి మేనిఫెస్టో రాష్ట్ర ప్రజలకు ఎంతగానో ఉపయోగపడిందని ప్రజలందరూ సంతృప్తిగా ఆనందంగా ఆమోదం మద్దతు తెలుపుతున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు రెడ్డి శేఖర్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ఎగువ, దిగువ బత్తిని వారి పల్లి, కోటూరు, పరాకు వాండ్లపల్లి గ్రామాలలో తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ఆదే శాల మేరకు మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటిం టికి తిరిగి కరపత్రాలు పంచుతూ సూపర్ సిక్స్ పథకాలు వివ రిస్తూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓట ర్లను కోరారు. ఈనెల 13న జరిగే ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి బీకే పార్థసారథి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ లకు మీ ఎమ్మెల్యే మైన రెండు ఓట్లను



సైకిల్ గుర్తుకు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ రాజారెడ్డి, శంకర్ నాయుడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి, తలుపుల గంగాధర, కావిడి ప్రవీణ్ కుమార్, గుడిపల్లి రెడ్డప్ప రెడ్డి, మాజీ సర్పంచ్ గోవిందు, అరటికా యల రవి, మాజీ ఎంపీటీసీ రమణయ్య, వెంకటనారాయణ, రమణారెడ్డి, చిన్నప్ప, సురేష్ నరేష్, ఓబులేసు, రమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రేపు జరిగే అమిత్ షా పర్యటనను విజయవంతం చేయండి

**-బిజెపి నాయకులు**

**ధర్మవరం మేజర్ న్యూస్.** కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఆదివారం ధర్మవరం పర్యటనను విజయవంతం చేయాలనిబిజెపి జిల్లా అధ్యక్షులు శేఖర్ నాయకులు గుడిసె దేవానందం బాలకృష్ణలు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక బిజెపి కార్యాలయము నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్డీఏ అభ్యర్థుల విజయం కోసం ధర్మవరం విచ్చేస్తున్నారని వారు పేర్కొన్నారు. అమిత్ షా పర్యటనలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఎన్డీఏ గెలుపుతోని అటు దేశంలోనూ ఇటు రాష్ట్రంలోనూ ప్రజాస్వామ్యాన్ని కాపాడిన వారు అవుతారన్నారు. అవినీతి జగన్ పాలనను అంతమొందించాల్సిన అవసరం ఆసన్నమైందన్నారు. అమిత్ షాతో పాటు టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్ర



బాబు నాయుడు, జనసేన రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కూడా అమీషా తో పాటు పాల్గొనే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. ఇందుకోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. లక్షలాది మంది హాజరయ్యే అవకాశం ఉన్నందున అందుకు తగిన ఏర్పాట్లు చేసేందుకు అంత సన్నద్ధం చేశామన్నారు.

# వైసిపి అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం

కదిరిరూరల్, మేజర్ న్యూస్ : కదిరి వైయస్సార్సీపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్, హిందూపురం పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మని గెలిపించాలని శుక్రవారం కదిరి రూరల్ మండలంలోని కాలసముద్రం ఎస్సీ కాలనీ , పట్నం ఎస్సీ కాలనీ, చిప్పల మడుగు ఎస్సీ కాలనీ వైఎస్ఆర్సిపి నాయ కులు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా ఉపా ధ్యక్షులు నల్ల గంగుల భాస్కర్, కౌన్సిలర్ రాంప్రసాద్, మాజీ మార్కెట్ యాడ్ బి .రామచంద్ర, రెడ్డి శేఖర్ గారు, మురళి గారు, అలాగే ఎంపీ టీసీ కుమారుడు పత్తి కొండ నరసిం హులు, లక్ష్మీ నారాయణ పాల్గొ న్నారు. ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో పాటు ప్రస్తుతం ప్రకటించిన మేనిఫెస్టోలోని పథకాలను సైతం నాయకులు ఎస్సీ కాలనీలో వాసులకు వివరిస్తూ ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు.



# గిరిజనులు టిడిపితో కలిసి పని చేస్తారు

నల్లమాడ, మేజర్ న్యూస్ :అధికార పార్టీలో కొనసాగుతున్న కొంతమంది గిరిజనుల పేరు చెప్పుకొని గిరిజనులు మోసం చేస్తూ గ్రామాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించలేదని అటువంటి పార్టీకి గిరిజనులు మద్దతు వద్దని గిరిజన విద్యార్థి పోరాట హక్కుల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు రాంప్రసాద్ నాయక్ అన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రత్యేక తండ పంచాయతీలకు నిధులు కేటాయించకపోవడం తగదు అన్నారు. అందరికీ సపోర్ట్ చేస్తాడు రాష్ట్ర ప్రభుత్వం ఏ గిరిజన తండాలో కూడా సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు, మట్టి రోడ్డు వేయలేదని ఆరోగ్యం చారు. గిరిజనులను వైసీపీ ఓటు బ్యాంకుగా చూస్తోందని విమర్శించారు వచ్చే ఎన్నికల్లో గిరిజనులు ఎంత టిడిపికి మద్దతు పలకాలని ఆయన కోరారు.



## ఆకట్టుకుంటున్న సూపర్ సిక్స్ పథకాలు..

**రామగిరి మేజర్ న్యూస్:** టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు ప్రజ లను ఎంతగానో ఆకట్టుకుం టున్నాయని రామగిరి తెదే పా నాయకులు పేర్కొ న్నారు. శుక్రవారం రామగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వారు ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాలను గూర్చి ప్రజలకు వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మన చంద్రన్న ముఖ్యమంత్రి కావాలని దాని కోసం మన అందరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని వారి సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు మాజీ ఎంపీపీ పరందామ యాదవ్ క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్ టిఎన్టియుసి రాప్తాడు ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ మండల ఉపాధ్యక్షుడు గుర్రం శ్రీనివాసులు పేపర్ శ్రీనివాసులు బోయతరుపాలప్ప రఘువీర చౌదరి పూజారి అక్కులప్ప తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## జరుట్లరాంపురం గ్రామంలో ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి వై.మధుసూదన్ రెడ్డి

**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఉరవకొండ నియోజకవర్గం అభ్యర్థి వై మధుసూదన్ రెడ్డి వజ్రకరూర్ మండలం జరుట్ల రాంపురం గ్రామంలో ఇంటింట ప్రచారం నిర్వహించడం జరిగినది. అదే విధంగా సమస్యల పైన ప్రజలతో మమేకమై సమస్యలు తెలుసుకోవడం జరిగినది. ప్రజల ద్వారా సమస్యలను తెలుసు కున్న మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యలను తీర్చుటకు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని హస్తం గుర్తుకు ఓటు వేసి అఖండమైన మెజార్టీతో గెలిపించాలని వై మధుసూదన్ రెడ్డి ప్రజల్ని కోరడం జరిగింది. నన్ను గెలిపించిన తర్వాత మీ సమస్యలు రెండేళ్లలో నేను తీర్చకపోతే నా ఎమ్మెల్యే అభ్యర్థిత్వాన్ని కూడా రాజీనామా చేసి ప్రజలతో కలిసి పోరాడుతానని ప్రజలకు హామీ ఇవ్వడం జరిగినది ఇందుకు ప్రజల నుంచి మంచి ఆదరణ లభించింది. దీంతోపాటు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా 10 సంవత్సరాలపాటుగా ఉపాధి హామీ కూలీని 400 రూపాయలు పెంచుతామని మహాలక్ష్మి పథకం కింద ఇంటిలో ఒక మహిళకు 8333 రూపాయలు అలాగ సంవత్సరానికి లక్ష రూపాయలు ప్రకారం ఐదు ఆ కుటుంబానికి లభిస్తామని రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని రైతుకు పంట గిట్టుబాటు ధర కల్పిస్తామని కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తామని ఇలా చెప్పేవి చెప్పుకోకున్నటివి ఎన్నో పథకాలు కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని చేసేదే చెప్తుందని ప్రజలకు వివరించడం జరిగినది.

## ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి చిందనూరు నాగరాజు



**డి. హీరేహాల్, మేజర్ న్యూస్ :** డి. హీరేహాల్ ఓబుళపురం, హెూసగుడ్డం గ్రామాలలో సుడిగాలి పర్యటన చేసిన బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి చిందనూరు నాగరాజు ఇంటి ఇంటికి వెళ్లి బిఎస్పి పార్టీ గురించి వివరించి మహిళలకు, రైతులకు, గ్రామంలోని ప్రజలకు, వ్యాపారస్థులకు, తోపుడు బండి వారికి, చిరు వ్యాపారులను కలిసి మీరందరు మీ కాళ్ళ పైన మీరు నిలపడాలంటే, మెరుగైన ఆర్థిక వ్యవస్థ రావాలంటే, మీ చుట్టూ పక్కల ప్రాంతాలలో ఐరన్ ఇండస్ట్రీలు రావాలంటే బిఎస్పి పార్టీ కి ఓటు వేయాలని, ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పిస్తామని తెలియజేయడం జరిగింది. అధికార పార్టీ, ప్రతి పక్ష పార్టీ ఈ రెండు పార్టీలు ఇంతవరకు ఏమి అభివృద్ధి చేశాయని, కార్మికులకు, రైతులకు, చదువుకున్న నిరుద్యోగులకు ఏమి చేశారని ప్రశ్నించడం జరిగింది. బిఎస్పి పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపిస్తాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి ఇంచార్జ్ ఉలుగప్ప, నాగరాజు, బిఎస్పి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.

## నీటి సంపులో పడి వ్యక్తి మృతి



**పరిగి, మేజర్ న్యూస్ :** పరిగి మండలంలోని కొడుగిన హళ్లి పంచాయతీ సుబ్బరాయన పల్లి గ్రామం నందు ఓ వ్యక్తి నీటి సంపులో పడి మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పూర్తి వివరాలు ఇలా నాగప్ప (38) అను వ్యక్తి అనుకోకుండా నీటి సంపులో పడి మృతి చెంద డం జరిగింది. బంధువులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పరిగి ఎస్సై సత్యనారాయణ తెలిపారు.

## ప్రతి ఒక్కరు బాధ్యతగా

# ఓటు వేయండి

### ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా వైసీపీని వీడి 40కుటుంబాలు టీడీపీలో చేరిక

### ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షో లో అమిలినేని



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా శెట్టూరు మండలం మల్లేటిపురం, అనుంపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో రోడ్ షో నిర్వహించారు. ఎన్నికల ప్రచారనికి వచ్చిన కళ్యాణదుర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, గ్రామస్థులు పూలవర్షం కురిపించి ఘుజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్బంగా అమిలినేని మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఉద్యోగ రిత్యా, ఉపాధి రీత్యా ఇంకా ఎక్కడైనా బయటి ప్రాంతాలకు వెళ్లిన వారిని కూడా ముందు రోజే తీసుకువచ్చి తప్పని సరిగా మన బాధ్యత అనుకుని ఓటు వేయాలని అభ్యర్థించారు.. గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రోడ్లను తారు రోడ్లల నిర్మాణం చేపడతాం. యువతకు అవసరమైన ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పనకు ప్రత్యేక ప్రణాళికలు తయారుచేస్తున్నాం.. జులై నెలలో ఒకే సారి మూడు నెలలకు పెంచిన మొత్తాన్ని కలిపి 7000 రూపాయలు పింఛన్ ఇంటి వద్దకే ఇస్తారన్నారు. ఇళ్ల పట్టాలు, ఇళ్ల స్థలాలు కూడా అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని కూడా ఇచ్చే ఏర్పాటు చేస్తాం.. మీ కోసం ఐదేళ్లు కష్టపడి అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తాం.. మే 13న ఉదయమె పోలింగ్ బూతుకు వెళ్లి మీ ఓటు వేయాలని, మన ముందున్న లక్ష్యం తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసుకుందాం.. ఆయన వస్తే మనకు అభివృద్ధి, సంక్షేమం రెండు అందుతాయని తెలిపారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్నా నాదృష్టికి తీసుకువస్తే తప్పకుండా వాటిని పరిష్కరిస్తాం. అందుకు మే 13న ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా వైసీపీ పార్టీకి రాజీనామా చేసి 40 కుటుంబాలు తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సమక్షంలో పసుపు కండువా కప్పుకుని తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, శెట్టూరు మండల సీనియర్ తెలుగుదేశం పార్టీ, నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్థులు పాల్గొన్నారు.





## జులైలో మూడు నెలలది కలిపి రూ.7వేల పింఛన్ వస్తుంది

### ఎన్నికల ప్రచారంలో అమిలినేని కుటుంబం

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అపిలేపల్లి, మందలపల్లి జానంపల్లి గ్రామాల్లో తెలుగుదేశం, బీజేపీ, జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు సతీమణి రమాదేవి, కోడలు ఇషిత, కుటుంబ సభ్యులు శుక్రవారం ఇంటింటికి తిరుగుతూ చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పింఛన్ 1000 రూపాయలు పెంచడానికి ఐదేళు పట్టిందని, ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు అయితే ఏప్రిల్ నెలతో పాటు మూడు నెలలది కలిపి జులై నెలలో ఇంటి వద్దకే 7000 రూపాయలు పింఛన్ రావాలంటే కచ్చితంగా తెలుగుదేశం పార్టీకి సైకిల్ గుర్తుకు ఓటేయ్యాలని అభ్యర్థించారు.. జగన్ ప్రభుత్వంలో మహిళలు ఆర్థికంగా చితికిపోయేలా చేశారని, తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలకు మహాశక్తి ద్వారా ఆర్థికంగా ఆదుకుంటారని, ప్రతి కుటుంబానికి ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తారని, మహిళలకు జిల్లాలో ఎక్కడికైనా ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించవచ్చని, 19 ఏళ్ల వయసు నుంచి 59 ఏళ్ల వయసు వరకు మహిళలకు ప్రతి నెల 1500 రూపాయలు ఇచ్చి ఆదుకుంటాడని అందుకు మే 13న ప్రతి ఒక్కరూ తెలుగుదేశం పార్టీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీతోనే

# సంక్షేమం, అభివృద్ధి ప్రజా పాలన సాధ్యం

### పట్టణ తెలుగు యువత నాయకుడు ఎరుకల హరి



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమ పాలన జరగాలంటే ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమతుందని తెలుగుదేశం మేనిఫెస్టోలో ప్రకటించిన అనేక పథకాలు ప్రజా సంక్షేమ అభివృద్ధికి ముఖ్యంగా మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని సూపర్ సిక్స్ పథకాలతో మరింత అభివృద్ధికి దోహదపడుతుందని తెలుగుదేశం పార్టీ పట్టణ యువత నాయకులు ఎరికల హరి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఇంటింటా ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పాలన జరగాలంటే ఒక్క తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని అందుకు కళ్యాణదుర్గం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థి మిలినేని సురేంద్రబాబును గెలిపించాలని అందుకు ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ఇంటింటా ప్రచార కార్యక్రమం చేపట్టారు. కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో అనేకమైన సమస్యలు ఉన్నాయని ప్రధానంగా డ్రైనేజీ సమస్య రోడ్ల సమస్య నీటి సమస్యలతో మున్సిపాలిటీ పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వీటన్నిటిని పరిష్కార మార్గం చూపాలంటే తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సురేంద్ర బాబును గెలిపించాలన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అటు రైతులు ప్రజలు సాగునీరు త్రాగునీరు తో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెనుకబడిన కళ్యాణదుర్గం ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలంటే ఒక్క తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సురేంద్రబాబుతోనే సాధ్యపడుతుందని అందుకు ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి సురేంద్రబాబుని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఇంటింటా తిరుగుతూ ప్రచార కార్యక్రమంలో ప్రతి ఓటరుకు సూపర్ సిక్స్ పథకాలు తెలుగుదేశం మేనిఫెస్టోలోని అంశాలను ప్రతి ఓటరుకు వివరిస్తూ ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పట్టణ యువత నాయకులు ఎరుకల హరి, మహాశక్తి నాగమణి, శ్రీనివాసులు, ప్రకాష్, భాను ప్రసాద్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధే ఎన్డీఏ ప్రథమ లక్ష్యం..

**– ప్రధానిమోడీ, చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల చిత్రపటాలకు పాలాభిషేకం**



తనకల్లు, మేజర్ న్యూస్ : దేశ, రాష్ట్ర అభివృద్ధి ఎన్డీఏ కూటమికి ప్రథ మ లక్ష్యమని తెలు గుదేశం ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ఈ తోడు గ్రామంలో ప్రజా రంజక మేనిఫెస్టో విడుదల చేసిన సంద ర్భంగా ప్రధాని మోడీ, టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలా భిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ మాట్లా డుతూ ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తులో అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే అనుభవజ్ఞుడైన చంద్రబాబు ముఖ్యమంత్రి కావా లన్న భావన ప్రజల్లో ఉందన్నారు. రాష్ట్రంలో ప్రజలం దరూ ఒక స్థిర నిర్ణయంతో ఉన్నారు. వైకాపాని ఇంటికి పంపించాలి తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీని అధి కారంలోకి తీసుకురా వాలని ప్రజలందరూ సిద్ధంగా ఉన్నార న్నారు. ఈ కార్యక్ర మంలో మండల కన్వీ నర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, సోంపాలెం నాగభూషణ, ప్రవీణ్ కుమార్, స్థానిక నాయ కులు వెంకటరామిరెడ్డి గంగాధర శ్రీరాములు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.

## పుట్టపర్తిలో మీ హయాంలో జరిగిన అభివృద్ధి ఏదీ?

**– వైసీపీ ఎమ్మెల్యేను ప్రశ్నించిన పల్లె సింధూర**



పుట్టపర్తి మేజర్ న్యూస్: మీ ఐదేళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు చెప్పాలనీ పుట్టపర్తి నియోజ కవర్గ టీడీపీ అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డిని ప్రశ్నిం చారు. ఎన్నికల ప్రచారంలో భాగం గా శుక్రవారం పుట్టపర్తి మున్సిపా లిటీలో ఆమె ప్రశాంతి గ్రామ్ కాలనీలో ఇంటింటా ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లె సింధూర మాట్లాడుతూ సత్యసాయిబాబా నడయాడిన పుట్టపర్తిలో అరాచకపాలన సాగుతోందన్నారు. పుట్టపర్తి మున్సిపాలిటీలో మురుగునీరు ఏరులై పారుతోందనీ, కనీసం వాటిని నిర్మూలనకు ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి చేసింది ఏమి లేద న్నారు. పల్లె అంటే పుట్టపర్తి–పుట్టపర్తి అంటే పల్లె అని బ్రాండ్ అంబాసిడర్ గా నిలుస్తారన్నారు. రాష్ట్రంలో వైసీపీ కి కాలం చెల్లిందని టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. పుట్టపర్తి గడ్డపై జెండా ఎగరడం అంతే ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి,జన సేన, బీజీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర బంగారు భవిష్యత్తు చంద్రబాబుతోనే సాధ్యం

**– మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి**

తనకల్లు, మేజర్ న్యూస్: రాష్ట్ర బంగారు భవి ష్యత్తు చంద్రబాబు తోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని ఉస్తిలిపల్లి గ్రామంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాల మేరకు మండల కన్వీనర్ తోట్లి రెడ్డి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ మేనిఫెస్టో కరపత్రం పంచుతూ ఎంపీ అభ్యర్థి బి.కె పార్థసారథి, ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్‌లకు మీ అమూల్యమైన ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఆంధ్ర ప్రదేశ్ భవిష్యత్తులో అగ్రగామిగా అభివృద్ధి చెందాలంటే అను భవజ్ఞుడైన చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలన్నా భావన ప్రజల్లో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ మండల కన్వీనర్ శంకర్ నాయుడు, హరి ప్రసాద్, తోట సరో జమ్మ, మండ్లి పల్లి రమణారెడ్డి, అరటికాయలు రవి, మా భాష, దస్తగిరి, వంకపల్లి చిన్నప్ప, శ్రీరాములు నాయక్, ఓబులేసు తెదేపా నాయకులు, కార్య కర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# 5న కదిరిలో బీసీల ఆత్మీయ సదస్సు

**– బీసీ సంఘం నేతలు డాక్టర్ బత్తల హరిప్రసాద్, బత్తల వెంకటరమణ**

**కదిరి, మేజర్ న్యూస్ :** ఈనెల 5న బీసీ సద స్సు నిర్వహిం చాలని వైసిపి తమకు పార్టీ అధిష్టానం ఆదేశిం చిందని, ఆ మేరకు పట్టణంలోని దత్త ఫంక్షన్ హాల్ నందు బీసీ సదస్సు నిర్వహి స్తున్నట్లు వైసీపీ బీసీ సంఘం నాయకులు డాక్టర్ బత్తల హరి ప్రసాద్, డాక్టర్ బత్తల వెంకటరమణ లు తెలిపారు. శుక్రవారం సమీపంలోని కుమ్మరి వాండ్లపల్లి లోని వారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావే శంలో ఎవరు నేతలు మాట్లాడారు. కదిరి నియోజకవర్గంలోని బీసీలు, వైసిపి ప్రజాప్రతినిధులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిని శాంతమ్మ, అలాగే ముఖ్యఅతిథిగా ఎంపీ కృష్ణయ్యలు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బీసీ సోదరులకు, వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి చేకూర్చిన లబ్ధిని ఆర్ కృష్ణయ్య వివరించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్ సైతం హాజరుకానున్నట్లు తెలిపారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న బీసీ సోదరులు, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు కచ్చితంగా ఈ నెల 5న ఉదయం 10 గంటలకు హాజరు కావాలని



కోరారు. ఎంపీ అభ్యర్థిని శాంతమ్మ ను దీవించి, అలాగే కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మంక్బూల్ అహ్మద్ సైతం సహకరించాలని కోరారు. ఎంపీ ఓటును శాంతమ్మకు, ఎమ్మెల్యే ఓటును పీఎస్ మక్బుల్ హమ్మద్ కు ఏసి అత్యధిక మెజార్టీతో గెలిపించా లని పిలుపునిచ్చారు. అలాగే అసెంబ్లీ ఇన్చార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, వైఎస్ ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి సైతం పాల్గొం టారని తెలిపారు. బీసీ సోదరులంతా రెండు ఓట్లను వైసీపీకి వేసి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీనివీడి టీడీపీలోకి ముస్లింలు



కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని కందికుంట నివాసంలో నిజాం వలి కాలనికి చెందిన ముస్లిం మైనారిటీ నాయకులు వైసీపీ ని వీడి కదిరి తెలుగుదేశం ఎన్డీయే కూటమి ఎమ్యెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో తిరిగి తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారు, ఆటో అలీ, షబ్బీర్, షబ్బు, మైను, షాబు, దాదు, పృథ్వి, బావ, మహమ్మద్ అలీ, మహబూబ్ బాషా,బేల్దార్ సుబ.హన్, ఫయాజ్, రియాజ్, షరీఫ్, అమీర్ కి పసుపు కండువాలు కప్పి సాధారంగా పార్టీలోకి కదిరి తెలుగు దేశం ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే కందికుంట ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో నిజాంవలి కాలనికి నాయకులు, పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వాలంటీర్ల రాజీనామా పర్వం..

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : మండలంలో గురువారం వందమంది వాలంటీర్లు తమ పదవులకు రాజీనామా చేయగా, శుక్రవారం గాండ్లవారిపల్లికి చెందిన 11 మంది వాలంటీర్లు రాజీ నామాలు చేశారు. మండల వ్యాప్తంగా సుమారు 330 మంది పైగా వాలంటీర్లు విధులు నిర్వహిస్తున్నారని, రెండు రోజులలో 111 మంది వాలంటీర్లు రాజీనామాలు చేశారు. మరికొన్ని పంచాయతీలలో వాలంటీర్లు రాజీనామాల చేయను న్నట్లు తెలియ వచ్చింది.

## సంక్షేమ సారథిని ఆదరించండి

**– ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థన**



నల్లచెరువు, మేజర్ న్యూస్ : కదిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్ కు మద్దతుగా వైకాపా నాయకులు కురు కూరు నిరంజన్ రెడ్డి, ఎంపీటీసీ రమణా రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు.పీ. కొత్త పల్లిలో పురవీధుల గుండా కలియ తిరుగుతూ ఇంటింటా కర పత్రాలు పంచుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయా లని కోరారు.ఇంటింటా వీరికి అపూర్వ స్వాగ తం పలికారు. ఇరువు రు మాట్లాడు తూ ఇచ్చిన మాట నెరవేర్చే ఘనత ముఖ్యమంత్రి దన్నారు. పేద ప్రజలకు అండగా నవరత్నాలను నియ మించి అర్హులైన ప్రతి ఒక్కరికి మధ్యవర్తిత్వం లేకుండా నేరుగా వారికి అందించిన ఘనత ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దన్నారు. అనేక సంక్షేమ పథకాలు, గాంధీజీ కళలు కన్న గ్రామస్వరాజ్యం కి తోడుగా సచివాలయం వ్యవస్థ అందించి లక్షలాది ఉద్యాగాలు కల్పించారని, వాలింటర్ వ్యవస్థ ద్వారా ఇంటి వద్దకే సేవలు అందిం చారన్నారు. రైతులకు తోడుగా చదివ్వించే తల్లులకు అండగా, అన్ని వర్గాలకు, కుల మత, వర్గ, పార్టి భేదాలు లేకుండా సమన్యాయం గా పథకా లు అందిస్తున్న ఏకైక ఆదర్శ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మో హన్ రెడ్డి అన్నారు. ఆయన ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అయినకు శ్రీరామరక్ష అని, సంక్షేమ పథకాలు కొనసాగలన్న, సమన్యాయా పాలన అందాలన్న మల్లి జగనన్నను ముఖ్యమంత్రి చేసుకో వాలన్నా రు. వీరారెడ్డి, నాగముని, నాగ భూషణం, శ్రీని వాసులు., నరేంద్ర, ఆనంద్., యుగంధర్ ప్రతాప్, నాజూరుల్లా పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత జగనన్నదే

**– మాట తిప్పనీ మడమ తిప్పని నేత జగనన్న**

**– వైసిపి నాయకులు బత్తల వెంకట రమణ**

నల్లచెరువు, మేజర్ న్యూస్ : కదిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మగ్బుల్ అహ్మద్ కు మద్దతుగా వైకాపా నాయకులు సర్పంచ్ పంచ రత్నమ్మ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ముఖ్య అతి థిగా వైకాపా రాష్ట్ర నాయకులు బత్తల వెంకట రమణ హాజరయ్యారు. సర్పంచ్ నేతృత్వంలో ఘన స్వాగతం పలికా రు. మండల కేంద్రము లో పుర వీధుల గుండా ఆయన కలియ తిరు గుతూ ఇంటింటా కర పత్రాలు పంచుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. ఇంటిం టా ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట నెరవేర్చే ఘనత ముఖ్యమంత్రి దని చేయగలమో అది మాత్రమే ధైర్యంగా చెప్పి ఓటు అడుగే దమ్ము మాముఖ్య మంత్రి కే సొంతం అన్నారు. చంద్రబాబు కు పదవీ మీద అక్క సుతో ఏమి చెయ్యలో తెలియక ఆపద్దపు మేనిఫెస్టో తో మి ముం దుకు వస్తున్నా డని, కల్లి బొల్లి మాటలతో మి ముందుకు వచ్చే బాబుకు బుద్ది వచ్చేలా ఓటు రూపంలో బుద్ధి చెప్పాలని కోరారు. పెద ప్రజలకు అండగా నవరత్నాలను నియ మించి అర్హులైన ప్రతి ఒక్కరికి మధ్య



వర్తిత్వం లేకుండా నేరుగా వారికి అందించిన ఘనత ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దన్నారు. ఫ్యాన్ గుర్తు కు ఓటు వేసి అభివృద్ది కి తోడుగా నిలవాలని తెలిపారు. జట్పిటీసీ బసిరెడ్డి అనితా విశ్వ నాథ్ రెడ్డి, రాష్ట్ర పాల ఎకీల డైరెకర్ట్ దశరథ రామయ్య నాయుడు, ఆలయ కమిటీ చైర్మన్ భాస్కర్ రెడ్డి, జే.సి.యస్ కన్వీనర్ సమీవుల్లా, ఆగ్రో కమిటీ చైర్మన్ ముస్తఫ, సర్పంచ్ హైటెక్ రమణా, వార్డు మెంబర్ బాబా, మాజీ వార్డ్ మెంబర్ రమణమ్మ, ముక్కు రామాంజి, పోలీస్ చిన్న రెడ్డెప్ప, కార్య కర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# జన సంద్రమైన తలుపుల

**– భారీ బైక్ ర్యాలీ... వేలాదిగా తరలివచ్చిన ప్రజలు, టిడిపి శ్రేణులు – కందికుంటకు భారీ గజమాలతో ఘన స్వాగతం**

**– తలుపులకు వైసీపీ చేసింది శూన్యం – టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట రోడ్ షో**

కదిరి, మేజర్ న్యూస్ : వైసీపీ నాలుగు సంవ త్సరాల పది నెలల కాలంలో మోసపో యిన యువత , రైతు, కార్మికులు, కూలీలు, ఇలా చెప్పుకుంటూ పోతే అన్ని వర్గాల ప్రజ లు కదం తొక్కుతు న్నారు. వైసీపీని సాగనంపడానికి నడుం బిగించారు. కష్టం నష్టం వచ్చిన వైసీపీ నాయకులు బెదిరించిన లెక్క చేయకుండా స్వచ్ఛం దంగా తరలి వస్తు న్నారు. నియోజవర్గంలోని తలుపుల మండల కేంద్రంలో చేపట్టిన ఎన్నికల ప్రచారంలో రాలనంత జనం ఎక్కడ చూసినా పసుపు జెండాలు. పెద్ద ఎత్తున యువత, రైతన్నలు, టిడిపి శ్రేణులు, ప్రజలు వచ్చారు. తలుపుల మండల కేంద్రం జన సంద్రంగా మారింది. ఉత్సాహంగా పాల్గొన్న యువత తమ భవిష్యత్తు చంద్రబా బుతోనే సాధ్యమని సైకో పోవాలి సైకిల్ రావాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సమీపిస్తుం డంతో కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ఎన్నికల ప్రచారంలో దూకుడు పెంచారు. శుక్రవారం తలుపుల మండలం లో టిడిపి శ్రేణులు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. ర్యాలీలో కందికుంట వెంకటప్రసాద్, హిందూ పురం పార్లమెంట్ అభ్యర్థి బి కే పార్థ సారథి పాల్గొ న్నారు. తలుపుల మండలంలోని బత్రేప ల్లి నుండి మండల కేంద్రం వరకు దాదాపు ఆరు కిలోమీటర్లు బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం రోడ్ షో నిర్వహించి మండల కేంద్రంలో బహిరంగ సభ ఏర్పాటు చేశారు. మండల వ్యాప్తంగా టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. టిడిపి ఎమ్మెల్యే అభ్య ర్థి కందికుంట వెంకట ప్రసాద్ కు బత్రేపల్లి, తలుపుల లలో భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు. టిడిపి శ్రేణులు సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోయారని తలు



పుల ప్రజానీకం ఆవేద న వ్యక్తం చేశారు. మండలానికి కృష్ణా జలాలు తీసుకొస్తామ ని అప్పట్లో జగన్మోహన్ రెడ్డి తెలిపాడని నేటికీ హామీని నిర్వర్తించ లేదని ఆరోపిం చారు. పక్కనే పులివెందుల నియోజవర్గం ఉన్న ప్పటికీ తలుపుల మండలానికి ముఖ్య మంత్రి వైస్ జగన్మో హన్ రెడ్డి చేసింది శూన్యమని ఆరోపిం చారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో కందికుంట వెంకట ప్రసాద్ ను గెలిపిం చుకుంటామని వారు ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో దళిత మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలుపుల గంగాధర్, మాజీ ఎంపీపీ ఆవుల మనోహర్ రెడ్డి, తెలుగుదేశం మండల నాయకులు, కార్య కర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్న వారిలో ఉన్నారు.


జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎస్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116


# భవిష్యత్ తరాల కోసం బాబు రావాలి

**– సైకిల్ గుర్తుకు ఓటు వేద్దాం అభివృద్ధిని స్వాగతిద్దాం – జేసీ అస్మిత్ రెడ్డి**

**తాడిపత్రి మేజర్ న్యూస్:** భవిష్యత్ తరాలకు బాబు రావాలి అని సైకిల్ గుర్తుకు ఓటు వేద్దాం అభివృద్ధిని స్వాగతిద్దాం అంటూ తాడిపత్రి నియోజకవర్గ పరిధిలోని పెద్ద పప్పూరు మండలం చీమలవాగు పల్లి, నరసాపురం, పసులూరు గ్రామాల నందు ప్రజా సంగ్రామ యాత్ర సాగించి గ్రామంలో ఎన్నికల ప్రచారం శుక్రవారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో తాడిపత్రి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కదిరి శ్రీకాంత్ రెడ్డి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ రంగనాథ్ రెడ్డి తో కలిసి జేసీ అస్మిత్ రెడ్డి ప్రజలను పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకుంటూ ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో ఇంటింటికి తిరిగి ప్రజా సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను వివరించారు. తెలుగింటి ఆడపడుచులకు భరోసానిస్తూ మహాశక్తి పథకం పేరుతో అడబిడ్డ నిధి పథకం ద్వారా 18 సం 'లు నిండిన మహిళలకు ప్రతీ నెల 1500 రూపాయలు, తల్లికి వందనం ద్వారా ప్రతీ ఇంట్లో పిల్లలు ఎంత మంది చదువుతున్న వారందరికీ ప్రతీ సంవత్సరం రూ.15 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే దీపం పథకం ద్వారా యేటా ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించటం జరుగుతుందని మహిళకు వివరించారు. అదే విధంగా రైతుకు అండగా అన్నదాత పథకం ద్వారా రైతులకు ప్రతియేటా రూ.20 వేలు ఆర్థిక సహాయం చేయడానికి మన చంద్రన్న గ్యారెంటీ అన్నారు. జాబ్ క్యాలెండర్ అంటూ నిరుద్యోగంతో యువతను మన జగనన్న మోసం చేశారన్నారు. యువగళం పాదయాత్రలో నారా లోకేష్ యువత నిరుద్యోగంతో ఎదుర్కొంటున్న సమస్యపై ప్రత్యేక దృష్టితో యువగళం నిధి ద్వారా నిరుద్యోగ యువతకు ప్రతీ నెల రూ. 3వేల రూపాయలు, రాష్ట్ర యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పించడానికి తెలుగుదేశం పార్టీ సంసిద్ధమ న్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి



ప్రజల పై భారం మోపుతూ పాలన చేస్తుంది తప్ప ప్రజా సంక్షేమం, అభివృద్ధి ఎక్కడ లేదన్నారు. సైకో జగన్‌ను తరిమి కొట్టడానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారన్నారు.రాష్ట్రంలో ఆర్థిక వనరులను సృష్టించటం లో ఉపాధి కల్పించటం తద్వారా సంక్షేమం అందించటం ఒక్క చంద్రన్న తోనే సాధ్యం అని రాష్ట్రంలో నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టెందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. అలాగే దేశ రాజకీయాల్లో ప్రజఖ భవిష్యత్తుకు గ్యారంటీ ఇవ్వగల ఏకైక వ్యక్తి మన నారా చంద్రబాబు అని అలాగే అన్ని వర్గాలు అభివృద్ధి చెందేలా మేనిఫెస్టో ప్రకటించారని తెలిపారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో గ్రామల అభివృద్ధి కోసం సైకిల్ గుర్తుకు ఓటు వేసితెలుగుదేశం పార్టీ అధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపప్పూరు టిడిపి నాయకులు, కార్యకర్తలు జెసి అభిమానులు, జనసేన, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

### కదిరి టిడిపికి

# కోలుకోలేని దెబ్బ..

**– వైఎస్ఆర్సిపిలో చేరిన వంద కుటుంబాలు**

**– ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్**



కదిరిటౌన్, మేజర్ న్యూస్ : నియోజకవర్గ టిడిపి నాయకులకు కోలు కోలేని దెబ్బ తగిలింది. ఎన్నో ఏళ్ల నుండి ఆ పార్టీని అంటిపెట్టుకొని ఉన్న సీనియర్ నాయకులు జగనన్న రాష్ట్రంలో నిరుపేదలకు అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధికి ఆకర్షితులై టిడిపిని వీడి 100 కుటుంబాలు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం పట్టణంలోని అమృత ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌భాషా ఆధ్వర్యంలో టిడిపి నేతలు శ్రీకాంత్ నాయుడు, కొమ్మినేని మధులతో పాటు వారి అనుచర వర్గం అంతా వైఎస్ఆర్సిపిలో చేరారు. వారికి ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ కండువా వేసి సాదరం గా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన సమయంలో మంచి నిర్ణయం తీసుకొని మా పార్టీలో చేరిన వారంద రిని సాదరంగా ఆహ్వా నిస్తున్నామని తెలిపారు. పార్టీలో చేరిన వారందరూ నాతో పాటు హిందూపురం పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బోయ శాంతమ్మని అత్యధిక మెజారిటీతో గెలిపించడానికి మీతో పాటు మీ చుట్టుపక్కల వారందరి ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసేలా కృషి చేయాలని కోరారు. న్యాయం, ధర్మం ఉన్న మా పార్టీలో చేరడానికి ప్రతి ఒక్కరూ ఆసక్తి చూపుతున్నారు. రోజు రోజుకి ఆదరణ పెరు గుతున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని చూసి నియోజక వర్గ టిడిపి నాయకులకు ఆందో ళన మొదలైందని ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా రాబో యే ఎన్నికలలో వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం సాధించి సీఎం జగనన్న రెండవ సారి ముఖ్యమంత్రి అవడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో బండారు మురళి, జగన్ యాదవ్, జంపాల నాగేంద్ర, జల్లా అంజి, పతి యాదవ్, జపాల పవన్, మహి యాదవ్, శివ నాయక్, పట్టణ కౌన్సిలర్లు వైఎస్ ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# టిడిపి కూటమి మేనిఫెస్టోతో పేదల అభివృద్ధి..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : టిడిపి కూటమి మేనిఫెస్టోతో రాష్ట్రంలో పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయతీ టిడిపి నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం అక్కంపల్లి పంచాయతీ ఎన్ఆర్ కాలనీలో టిడిపి నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టిడిపి మేనిఫెస్టోలోని పథకాలను వివరించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ టిడిపి కూటమి మేనిఫెస్టోలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు మే 13న జరిగే ఎన్నికల్లో రాప్తాడు నియోజకవర్గం నుంచి ఓ రాప్తాడు నియోజకవర్గం నుంచి పరిటాల సునీతమ్మను, ఎంపీ అభ్యర్థి బి కే పార్థసారధికి ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుం దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి



నాయకులు వెంకటనారాయణ, రఘురామయ్య, ప్రదీపు, వెంకటేష్ నాయక్, మస్తాన్, వేణు, టిడిపి నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీకి మద్దతుగా నాయి బ్రాహ్మణుల ఎన్నికల ప్రచారం



తాడిపత్రి మేజర్ న్యూస్ :తెలుగుదేశం పార్టీకి మద్దతుగా తెలుగుదేశం పార్టీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి గెలిపె లక్ష్యంగా నాయి బ్రాహ్మణులు శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా పట్టణంలోని ప్రతి హెయిర్ కటింగ్ షాప్ వద్దకు వెళ్లి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జెసి అస్మిత్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.నాయి బ్రాహ్మణులు ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ అధ్యక్షులు అధ్యక్షులు బి రామకృష్ణ, రామకృష్ణ, రంజిత్, జాయింట్ నారాయణ, రామ్మూర్తి, అంజి, చిన్న రాయుడు, హరీష్ , శివ, సంఘం నాయకులు , టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కదిరిలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రచార హోరు



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ప్రచార కార్యక్రమాన్ని మరింత ఉధృతంగా కొనసాగి స్తున్నా రు. ప్రజలకు చేరుకోవడంతో పాటు వారి సమస్యలను స్వయంగా తెలుసు కుంటూ వారి ఆప్యాయతలలో భాగమ వుతున్నారు. శుక్రవారం పట్టణం లోని కాలనీలో ఉన్న 13 14 15 వార్డుల పరిధిలో ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట విపరీతంగా ప్రచారం కొనసాగిం చారు. కందికుంట ప్రచార కార్యక్రమానికి రాగా మూడు టిడిపి నాయకులు ఘన స్వాగతం పలికితంలో పాటు గజమాల వేసి స్వాగతించారు. వార్డుల పరిధిలో ప్రతి కుటుంబాన్ని పలకరిస్తూ వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించా లని పిలుపునిచ్చారు. 20 సంవత్సరాలుగా మీ సేవకుడిగా పనిచేస్తున్నానని, తనకంత కుటుంబ సభ్యులేనని.. ఎన్నిక ల్లో మీ ఆప్యాయత తనపై చూపాలని ముస్లిం మైనార్టీ సోదరుల సైతం కందికుంట కోరారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే ప్రతి పథకం పేదల సంక్షేమం కోసమేనని, ప్రజలు మరింత అభివృద్ధి చెందాలన్నదే టిడిపి లక్ష్యమని తెలియజే శారు. ఇంటింటికి వెళ్తున్న కందికుంట వెంకటప్రసాద్ కు తమ కుటుంబ సభ్యుడి లాగా ఆదరించి అండగా ఉంటామని భరోసా కల్పించడం జరిగింది. అలాగే అప్పులలో ముంచేసిన జగన్మోహన్ రెడ్డిని ఓడించాలని, మళ్లీ ఆయన వస్తే మీ ఆస్తు లు సైతం లాగేసు కోవడం ఖాయమని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రజలు చాలా నష్టపోయారని, ఒకసారి ఆలోచించి నీ భవిష్యత్తు కోసం పాటుపడే వారిని ఎన్నికల్లో గెలిపించా లని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, నాయకులు ఆయూబ్, కౌన్సిలర్ మహబూబ్ బాషా, మూడు వార్డుల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లేపాక్షి మండల వ్యాప్తంగా టిడిపి నాయకుల విస్తృత ప్రచారం



**లేపాక్షి మేజర్ న్యూస్:–** ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని 12 పంచాయతీలలో శుక్రవారం నాడు తెలుగుదేశం శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. మండల పరిధిలోని లేపాక్షి , కొండూరు, నాయనపల్లి, కల్లూరు, బిసలమానేపల్లి ,చోలసముద్రం ,కోడిపల్లి మైదుగోళం, కంచిసముద్రం, సిరివరం, మానేపల్లి ,పులమతి గ్రామపంచాయతీలలోని వివిధ గ్రామాలలో స్థానిక తెలుగుదేశం నాయకులు ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తు కి ఓటు వేసి గెలిపించాలని కోరడం జరిగింది. తెలుగుదేశం మేనిఫెస్టో కరపత్రాలను ఇంటింటికి పంచిపెట్టారు. అదేవిధంగా పులమతి గ్రామపంచాయతీ లోని హిందూపురం పట్టణానికి దగ్గరలో ఉన్న శరవేగంగా అభివృద్ధి చెందుతున్న కాలనీలు తిలక్ నగర్ సలామత్ నగర్ వివిధ కాలనీలలో తెలుగుదేశం నాయకులు మారుతీ ప్రసాద్ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ ఈ కాలనీలో నందమూరి తారక రామారావు నిరుపేదలు బడుగు బలహీన వర్గాలకు కేటాయించి ఆనాడు నిర్మించినవేనని, కాలనీలో ఏ అభివృద్ధి కార్యక్రమం జరిగిన తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడే జరిగాయని, అనంతరం వచ్చిన ప్రభుత్వాలు ఏ ఒక్క చిన్న సౌకర్యాలు ప్రజలకు చేసిన పాపాన పోలేదని, ప్రజలందరూ దీన్ని గుర్తుపెట్టుకుని తెలుగుదేశం పార్టీ అత్యధిక మెజారిటీతో విజయం సాధించే విధంగా మీ అమూల్యమైన ఓటు వేసి, వేయించి గెలిపించాలని ప్రజలను విన్నవించారు. హిందూపురం అభివృద్ధి చెందాలంటే మూడోసారి ముచ్చటగా నందమూరి బాలకృష్ణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదేవిధంగా ఎంపీ అభ్యర్థి పార్థసారథి ఘన విజయం పొందేలా ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పులమతి మాజీ సర్పంచ్ కొట్టిపన్న, మాజీ తెలుగు యువత అధ్యక్షులు అశ్వర్థ నారాయణ,మాజీ ఎంపీటీసీలు తిమ్మిరెడ్డి, నరసింహప్ప, తెలుగుదేశం నాయకులు కే రవీంద్ర కుమార్, ఎన్. జి. నాగభూషణ, టి. శ్రీనివాసరెడ్డి, బి టి రామంజి, బాబావలి, లోచర్ల మూర్తి, తలారి రామాంజనేయులు, అమర్నాథ్, తిలక్ నగర్ ఫయాజ్, అశ్వర్థప్ప, తదితర నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపి తీర్థం పుచ్చుకున్న రెడ్డి జెఏసి అధ్యక్షుడు వెంకటేష్ రెడ్డి

హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక శాసన సభ్యులు నందమూరి బాలకృష్ణ సతీమణి నందమూరి వసుంధర దేవి సమక్షంలో శు క్రవారం నాడు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వీర విధేయుడు,సత్యసాయి జిల్లా రెడ్డి జేఏసీ అధ్యక్షులు వెంకటేష్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి సేవలు అందిస్తూ పార్టీ అభివృద్ధికి పాటు పడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేశానని.కానీ వైసిపి అధికారంలోకి వచ్చాక హిందూపురం అభివృద్ధి కుంటుపడిందని,అలాగే హిందూపు రం నీ జిల్లా చేయకపోవడం, మెడికల్ కళాశాల ను స్థాపించకపోవడం ఎంతో బాధించింది అని, హిందూపురం అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని బాలయ్య చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగింది అన్నారు. అదేవిధంగా నందమూరి బాలకృష్ణ అత్యధిక మెజారిటీతో



ఘనవిజయం సాధించడానికి నా వంతు కృషిగా పార్టీకి విధేయులుగ నిరంతరం పార్టీ అభివృద్ధి చేయడం నా వంతు బాధ్యతగా స్వీకరిస్తానని, కచ్చితం గా బాలయ్య హిందూపురంలో యాడ్రిక్స్ సాధిస్తాడని ఆయన పేర్కొన్నారు.